
# జాలికథ

"ఆదివిష్ణు"



నరసరాజు వున్నాడు. అతడు చాలా మంచి మనిషి హుందాగా వుండేందుకు అతడెప్పుడు ప్రయత్నించడు. అయినా అతను దర్జాగా వుంటాడు. మీదుమిక్కిలి నరసరాజు అందమైన మనిషి. నిలువెత్తున దబ్బపండు ఛాయలో మెరిసిపోయే మనిషతను.

నరసరాజుకి గత చరిత్రఅంటూ వున్నది. చెప్పుకోదగ్గది అతని కాలేజీరోజులు. వాళ్ళ క్లాసులో ఒకే అందమైన ఆడపిల్ల వుండేది. ఆ పిల్ల పేరు సీత.

వాళ్ళ కాలేజీలో కుర్రాళ్ళు చాలామంది ఒక్క సీతంటేనే ప్రాణం పెట్టేవారు. ముఖ్యంగా వాళ్ళ క్లాసు పర్వవేళలా పచ్చగా అందంగా వున్నదంటే కారణం సీతఅని తెలిసినవ్వాడు నరసరాజు ఎంతగానో ఆశ్చర్యపడ్డాడు. ఒక్క సీత. ఏభై మంది సందడికి అవలంబన మని తెలిసి అతను సీతకి విలువ యివ్వడం ప్రారంభించాడు.

సరిగ్గా అతనద్దెకున్న వీధిలో చివరియిల్లు సీత వాళ్ళది. కొంచెం పాతదే. అయితేనేం. పెంకుటిల్లు. దూరాన్నుంచి చూచినా దగ్గిరేవుండి పరిశీలించినా ఆ యిల్లు మాసిపోయినట్టు కనిపించేది. వాళ్ళ దొడ్లో బాదంచెట్టు మాత్రం సీతలాగా అందంగా వుండేది.

నరసరాజు ఆ యింటిని, ఆ యింట్లో వున్న సీతను చూచి నొచ్చుకునేవాడు. అంతఅందమైన సీతకి ఆ మాసిపోయిన ఇల్లు నచ్చలేదని అతనా దారి వెంట వొచ్చే ప్రతిమాటూ అనుకునేవాడు.

నరసరాజుకి సీతమీద జాలివున్నట్టే దేవుడిమీద కొంచెం భయంవున్నది. భయమెందు చేతనంటే. దేవుడు చాలా తమాషాలు చేయగలడనే సిద్ధాంతానికి సీతఅనే ఆడపిల్ల ఉదాహరణగా నిలిచిపోయిందా(వటాని. అంత అందమైన సీత అంత పేదరికంలో నివసించడం నరసరాజు కిష్టంలేదు.

ఏదో ఒకరోజున సీత లక్షాధికారిణై పోవాలి. సీత చేతులలో వందలూ పదులూ ఎల్లప్పుడూ నలిగిపోతుండాలి. రాజభవనంలాటి బంగళాలో సోఫాలమీదా, పంకాలకిందా — దాసదాసీల మధ్య సీత బతకాలి సీత అందం అప్పటికిగాని రాణింపుకు రాదు.

పేదరికమనే ఒక పెద్దమచ్చ సీత అందాన్ని ఏ కొంచెమైనా భంగపరుస్తుందని నరసరాజు వుద్దేశం. అందుచేత అతనలా అనుకునేవాడు.

నరసరాజెన్నడు తనని గురించి కలలు కనేవాడుకాదు. అదతని కిష్టంలేదు కూడాను. ఏనాడైనా, ఏదైనా అందంగా ఊహించాలని కాస్త్రరయ పడితే అది కేవలం సీతగురించే అయ్యేది. చాలాకాలం గడచినతర్వాత సీత గురించి అతని ఆలోచనలు పెద్ద గ్రంథమైపోయినట్టు గ్రహించి — అసలీ రకమైన కార్యక్రమం వెనక అతనికీ, సీతకీ ఏదయినా బంధమంటూ ఏర్పడిందేమోనని ఆత్మపరీక్ష చేసుకుంటున్నాడు. సీత అనే ఆడపిల్లమీద కేవలం

జాలి అనే మాట వెనక మరే విధమైన రంగూ లేదనే వచ్చి విజాన్ని అతను గర్వంగా చెప్పేసు కున్నాడు.

నరసరాజు వెనక అతని మనుషు లనేకమంది వున్నారు. ప్రాణం పెట్టే ఆత్మీయుల ముందు సీతతో స్నేహం ఏమంత చెప్పుకోదగ్గది కాదు గనక సీతతో స్నేహం చేయాలనే సాధారణ మైన కాలేజీ విద్యార్థిలా అతను ఆశలు పెంచు కోలేదు. అందుచేత అతను కేవలం "సీత స్నేహ"మనే ఒక మహత్తరమైన ఆటలో ప్రేక్ష కుడిగా మాత్రం మిగిలిపోయాడు.

నరసరాజు వాళ్ళ క్లాసులో సీతముందు వెలిగి పోవాలనుకునే కుర్రాళ్ళ జాబితాలో ప్రముఖుడు వెంకట్రావు. ఈ వెంకట్రావు ఏ శ్రీమంతుల బిడ్డడోగాని ఎల్లప్పుడు పచ్చగా కనిపించేవాడు. వెంకట్రావుని చూచినప్పుడంతా నరసరాజెన్నో గాలిమేడలు కట్టుకునేవాడు. భగవంతుడి దయ వల్ల ఈ వెంకట్రావుకి సీతతో స్నేహం దిన దినాభివృద్ధి చెంది ఓ శుభముహూర్తాన సీతని పెళ్ళి చేసుకునే నిర్ణయం కలిగితే-అప్పుడిక సీతకి దిగులుండదు.

నరసరాజుకి సీత తండ్రి అనేక తడవలు కని పించాడు. ఆయనెప్పుడూ తలొంచుకు నడు స్తూంటాడు. తలొంచుకు నడుస్తున్నప్పుడు ఆయ నేదో భయంకరమైన బరువుని మోస్తున్నట్టు నరసరాజుకి భ్రమ కలుగుతుంది. ఆయనలా తలొంచుకు నడుస్తున్నప్పుడేదో విషయం గాఢంగా ఆలోచిస్తున్నట్టూ వుంటుంది.

సీత విషయమే ఆయన ఆలోచిస్తున్నట్టు గమ నించి మరింత కుంగిపోయేవాడు నరసరాజు.

సీత తండ్రి పేరు సుబ్బారావుగారు. సుబ్బా రావుని అతి పేదరికంలోంచి కొంచెం పైకొచ్చిన మనిషి కింద జమకట్టి కాలక్రమేణా యథా స్థానాన్ని అలంకరించిన పెద్ద మనిషిగా భావిం చాడు నరసరాజు.

ప్లవంగ నామ సంవత్సర
ఉగాది శుభ సందర్భమున
సినిమా ప్రేక్షకులకు, ఫిలిం
పంపిణీ దారులకు
మా శుభాకాంక్షలు

ఇట్లు

మీ శ్రేయోభిలాషులు
కడియాల రాధాకృష్ణ,
కడియాల నవనీతకృష్ణ,
ప్రొప్రైటర్స్
కృష్ణా మహల్, హిల్ కాలని

# జాలి కథ

నరసరాజుకి ఆయింటి విషయాలన్నీ తెలుసు. పని మనిషి నర్సమ్మ ఆ యింటి భోగటా ఆద్యం తం అతనికి మునుపెప్పుడో చెప్పింది. అడిగింది నరసరాజు-యజమాని గనక మరేం దాచకుండా చెప్పింది. చెప్పి కొసమెరుపన్నట్టు సాలోచనగా నవ్వేసి,

"ఇన్నడుగుతున్నారు. అసలి విషయం చెప్పారుగాదే" అన్నది.

అప్పుడు నరసరాజు ఇబ్బందిగా తలూపుతూ అనేశాడు.

"మరేం లేదు. సీత...అదే, సీతమ్మ నాతో పాటు చదువుకుంటుందిలే. అందుకే అడిగాను. మరేం లేదు."

నర్సమ్మ అసంతృప్తిగా అతని మాటాల కించి వెళ్ళిపోయింది. అయినా, ఏ రోజు కారోజు సీత వాళ్ళ విషయమేదో ఒకటి నరసరాజు చెవి నేస్తూనే వుంది.

సుబ్బారావుగారు రిటైరయిన లెక్కలమాస్టారు. పేపరు మీద లెక్కల్లో ఆయనెప్పుడూ పరాజ యం పొందలేదేమోగానీ, జీవితం లెక్కల్లో ఆయన చాలాసార్లు తప్పడం రివాజై పోయింది.

సుబ్బారావుగారికి నలుగు రాడపిల్లలు. ముగ్గురి పెళ్ళిళ్లా చేయగలిగారు. కానీ, మూడో కూతురు పెళ్ళయిన రెండో ఏడాదికే వైధవ్యాన్ని వెంట పెట్టుకుని పుట్టింట చేరుకుంది. పుట్టింటికి వచ్చిన పదుచు పొద్దస్తమానమూ విస్తళ్ళు కుట్టి సుబ్బారావుగారి సంపాదనలో కొంతైనా సాయపడుతోంది మూడోకూతురి సౌభాగ్యం సుబ్బారావుగారికి కనువిప్పు కలిగించిన మీదట నాలుగో అమ్మాయి సీతని కాలేజీలో చేర్పిం చారు. ఆడది మగ దక్షత మీద ఆధారపడకుం డానే జీవితాన్ని సుందరంగా గడుపుకునేందుకు మార్గం చదువని ఆయనకి తట్టింది. అందుచేత ఆయన సీతకి ఆ ఏర్పాటు చేశారు. అందుచేతనే సీతమీద నరసరాజుకి అంత జాలి!

నరసరాజుకి ఒక్కొక్కతడవ ఆవేశం ముంచు కొస్తుంది. ఆ వశంగా సుబ్బారావుగారి దగ్గిర కెళ్ళి—

"మీకేం ఫరవాలేదు లెక్కల మాస్టారూ! మీ అమ్మాయి చాలా బాగా చదువుతోంది. ఫరవాలేదు. ఈ పరీక్షలోనే గాదు మరే పరీక్షలో నైనా మీఅమ్మాయి సునాయాసంగా గట్టెక్కుతుంది. నన్నడుగుతే సీత జీవితానికొచ్చిన ధోకా ఏమీ లేదని నేను చెప్తాను. కనుక మీరలా తలొం చుకు నడవద్దు. అస్తమానమూ ఆలోచిస్తూ కని పించవద్దు" అని హామీ యివ్వాలనిపించేది.

ఇంత మంచివాడు నరసరాజు. కానీ ఓనాడు పదిమంది కళ్ళల్లో చెడ్డవాడై పోయాడు. నచ్చిన పుస్తక మేదైనా తీసుకుందామని కాలేజీ లైబ్రరీకి వెళ్ళాడతను. ఆరోజు లైబ్రరీలో ఎవ్వరూ లేరు. సీత ఒక్కర్తి ఒకమూలగా కూర్చుని వుండడంతో అతనెంతో ఆనందిం చేడు. అయితే సీత సుబ్బారావుగారిలా తలదించు కుని ఏదో విషయమై గాఢంగా ఆలోచించడంతో అతనెంతో కలవరపడ్డాడు కూడాను. పుస్తక మేదీ తీసుకోకుండానే సీతకి చాలా దూరంగా కూచుని సీతవేపు చూశాడు. అప్పుడామె తలెత్తి అతన్ని చూచింది. అంతే ఇద్దరూ ఒకర్నొకరు కొన్ని క్షణాలు అలా చూస్తుండిపోయారు.

అందమైన అమ్మాయి మరింతఅందమైన కళ్లి చ్చిన దేవుడు ఆక్షణంలో అంతఅందమైనకళ్లలో నీళ్ళెందుకు చాడో నరసరాజుకి తోచలేదు గానీ, పూర్తిగా చలించిపోయాడు. లేచి నించున్నాడు.

"ఏడవకండేవకండి. మీరేడుస్తుంటే నే చూళ్ళేను. మీ కష్టమేమిటో చెప్పండి. నేను మీ స్నేహితుల జాబితాలో లేనుగానీ ఓ మనిషిని. మీసాటి మనిషిని. నాతో మీ కష్టం చెప్పుకోండి. అవసరమనుకుంటే నా సాయం మీరుపొందండి. సంశయించకండి అంతేగానీ, మీ కన్నీటిని నే చూళ్ళేను. చెప్పండంతే ఏమిటి మీ కష్టం?

ఇన్నిమాటల్నీ గుండెలో దాచుకుని కళ్ళతో అడిగాడు నరసరాజు కళ్ళ భాష అర్థం చేసుకో లేదేమో సీతక్కడ్నుంచి లేచి వెళ్ళిపోయింది; నరసరాజు అక్కడలాగే నిల్చుండి పోయేడు. కానేపటికి బలమైన చేయొకటి అతని భుజాన్ని తట్టింది. ఉలిక్కిపడి చూశాడు.

ఎదుట వెంకట్రావు!

పేలవంగా నవ్వేసి చేతులు రెండూ ఒకదాని కొకటి రుద్దుకున్నాడు నరసరాజు.

"వాటే బ్యూటిఫుల్ రోగ్ యూ ఆర్?"

అన్నాడు వెంకట్రావు వెటకారంగా.

నరసరాజు రెండు పాదాలకీ మంచి ఖరీదైన చెప్పులున్నాయి. అవి విప్పుకుని వెంకట్రావు దవడపళ్ళు రాలగొట్టేంత కోపమొచ్చిం దతనికి.

కానీ, వెంకట్రావుమీద నరసరాజుకున్న గౌరవం అంతపని చేయించలేదు. కనీసం రెండు మాట లైనా అని పోదామనుకున్నాడు నరసరాజు. ఏమని మాటాడాలో తోచక అక్కడనుంచి కదిలి వెళ్ళి పోయాడు.

మరుసటి ఉదయం పనిమనిషి చెప్పింది-సీత కాలేజీ ఫీజు విషయమై గత రెండు రోజులుగా ఆ యింట్లో మనుషులు గొప్ప బాధపడిపోగా, ఆ ఉదయం ఎవరో వెంకట్రావనే కుర్రవాడు ఇంటికొచ్చి డబ్బిచ్చివెళ్ళిపోయాట్ట. ఇదీవిషయం.

ఇదే విషయానికి సీత నిన్న కన్నీరు పెట్టు కున్నది. ఇదే విషయం సకాలానికి తెలుసుకున్న వెంకట్రావు యోగ్యుడు కనుక సాయం చేయగలి గాడు.

నరసరాజుకి వెంకట్రావుమీద సదభిప్రాయం పెరిగిపోయిందప్పుడు. "వాటె బ్యూటిపుల్ రోగ్ యూ ఆర్!" అన్న వెంకట్రావు మాటకి అర్థం కూడా తెలిసిందప్పుడు.

* * * *

లీలామహల్లో సినిమా వదిలారు నెమ్మదిగా

జనాన్ని తప్పుకుంటూ రోడ్డుమీదకొచ్చి నించున్నాడు నరసరాజు. భోంచేయా లనిపించడంలేదతనికి. సోడా తాగా లనిపించింది. షాపు వేపు చూశాడు. మరంతే అక్కడనుంచి చూపు మరల్చ లేకపోయా డతను.

అక్కడ సోడాషాపు దగ్గర పాతగొడుగుతో పహా బాగా వొంగిపోయి రెండు అరటిపళ్ళు కొనుక్కున్న సుబ్బారావుగారు రోడ్డు మీదకి రాబోయారు నరసరాజు గబగబా ఆయన్ని చేరుకుని అన్నాడు.

"నన్ను గుర్తుపట్టారా?"

సుబ్బారావుగారతన్ని రెండు క్షణాలు పరిశీలించి లేదన్నట్టు తలూపారు.

"నరసరాజునండీ... నేను... రెండేళ్ళ క్రితం గోవిందరావుగారింటిలో అద్దెకుండి చదువుకున్నా న్నేను. నరసరాజు నా పేరు. ఆ వీధిచివర్లో మీది..."

"ఆఁలే... గుర్తుకొచ్చేవు బాబూ! అవునవును. నీపేరు నరసరాజు", అన్నాడాయన నీరసంగా. పేలవంగా నవ్వేస్తూ.

"అంతా క్షేమమాండీ?"

ఆయన కాదూ, అవునూల మధ్య తలూపాడు.

"నేనిప్పుడు కాకినాడలో వున్నానండి."

"పెళ్ళయిందా బాబూ?"

"ఆహా... ఒక ఆడపిల్ల కూడాను."

"ఇప్పుడేం చేస్తున్నావూ?"

"కంట్రాక్టులు చూస్తున్నాను. మా నాన్నగారేమో రెస్టు తీసుకుంటున్నారు. మొన్నీమధ్యనే ఈ ఊళ్ళో బ్రాంచీ పెట్టాము. అందుచేత నేనిక్కడికి వొచ్చాను."

"మంచిది బాబూ! శ్రీమంతుడివైనా నన్ను గుర్తుపట్టి పలుకరించావు. అదే పదివేలు వస్తా నాయనా, రైలుకి వేళయింది!".

"అదేమిటి! మీరీ వూళ్ళో లేరా?

"ఇక్కడిల్లు అమ్ముకుని గుడివాడలో మా పెద్దమ్మాయి దగ్గిరున్నాం. ఇల్లమ్మకం తాలూకు పైకం కొంచెం రావలసివొస్తే యిలా వచ్చాను. వస్తా బాబు!"

ఆయన రెండడుగులు వేసిన తర్వాత నరసరాజుకి అతనడగవలసిన మాట గుర్తుకొచ్చింది. అవకాశం చేయిదాటి పోతుందేమోనన్న బెంగ చేత చాలా ఆదుర్దాగా పిలిచా డతను.

"సుబ్బారావుగారూ! ఒక చిన్నమాట. అవునండీ? మీ సీతగారికి పెళ్లి చేశారా?"

ఆ మాటతో సుబ్బారావుగారు చాలా మారిపోయేరు. తడారిపోయిన గొంతుకలో ఇంత ఒక్కకోపం రంగరించి అన్నారాయన —

"అయింది. దాని పెళ్ళితో నా పరువూ పోయింది బాబూ! కులంకాని వాడినది పెళ్ళి చేసుకుంది. కులంలో నేను తలెత్తుకోలేక సతమతమవుతున్నాము. నేను చచ్చి బతుకుతూన్న మనిషిని తెలుసా బాబూ, సీతని ఈ గుండెలమీద

ఫోన్ : 4240. గ్రామ్సు : "SCREWMANS"
నాణ్యతకు
ఇండియన్ స్టాండర్డ్సు స్పెసిఫికేషన్సుకు అన్ని సైజులలో
వుడ్ స్క్రూస్ & వైర్ నెయిల్స్
SANKHU BRAND
సంప్రదించండి
స్క్రూమన్స్
ఇండస్ట్రియల్ ఎస్టేట్ - పి. ఒ.
విజయవాడ - 7

ప్లవంగనామ సంవత్సర ఉగాది పర్వదిన సందర్భమున ఆంధ్ర జనావళికి నూతన కానుక, ఆంధ్ర జ్యోతి సచిత్ర వారపత్రికకు మా శుభాకాంక్షలు
మాధవ & కంపెని
ఫోన్ : 6392
పార్కు రోడ్డు : విజయవాడ-1.
బ్రాంచి : ఏలూరు రోడ్డు - విజయవాడ-2.

## జాలి కథ

పెంచాను. కొండంతాశ పెట్టుకున్నాను. అదేం చేసిందిప్పుడు - పోన్లే బాబూ నానోటి నుంచి శోకాన్నే వినవలసి వస్తుంది. పోన్లే.. వెళ్ళిరా నాయనా వెళ్ళిరా"

సుబ్బారావుగారు రోడ్డు మీద వూగిపోతూ నడుస్తుంటే నరసరాజుకి తమాషాగానూ, జాలిగానూ వున్నవి. అపుడతను అనుకున్నాడు.

"అయ్యా లెక్కల మేష్టరూ! సుబ్బారావు గారూ! ఇది రాతియుగంకాదు. మీకేం తెలీదులాగుంది సీత సుఖపడేందుకు మీరేం చేయలేరు. బి. ఏ. ప్యాసైనా, సీత వెట్టిచాకిరి చేస్తేనేగాని వందరూపాయలు దొరకవు. ఆ వంద రూపాయలూ .. హవ్వ... అయ్యా సుబ్బారావుగారూ ఆ వందరూపాయిలో అంత అందమైన సీత అందంగా బతుకుతుందనే ధీమా మీ కేమైనవుందా ఏమిటి? అలాకాదనుకుని. డబ్బున్న మొగుడ్ని మీ ఎరికలో పట్టుకొచ్చి సీతకి పెళ్ళి చేయండి చూదాం! అంతే మేష్టారూ అదంతే. ఇదంతా యుగధర్మం. సీత చేసిందేమీ తప్పుకాదు. సీత ఎవర్నో ఒకర్ని డబ్బున్న మనిషిని ప్రేమించి పెళ్ళిచేసుకుంటే నేతప్పు సుఖంలేదు. వెర్రి ఆలోచనలు మానుకుని. గుండెమీద చేయివేసుకుని. తిన్నగా తలెత్తి నడవండి. ఇపుడేం జరిగిందని. మీరంతలా క్రుంగిపోతారు? బలేవారేనే!"

నరసరాజు ఆరోజు రాత్రి తృప్తిగా నిద్రపోయేడు.

• • • •

నరసరాజు అండ్ బ్రదర్స్ నుంచి నరసరాజు బయటకొచ్చి నించున్నాడు. డ్రైవరు కారు వెనక తలుపు తెరిచి పట్టుకుని వినయంగా నించున్నాడు. నరసరాజు కారులో కూచున్న తర్వాత, ఆ కారు నున్నటి సిమెంటు రోడ్డుమీద మెత్తగా పోతోంది. ఎన్నో సందులు తిరిగి ఒక ఆఫీసుముందు ఆగింది.

నరసరాజు కారు దిగాడు. టైనాట్ని సర్దుకున్నాడు. తిన్నగా విజిటర్స్ హాల్లోకొచ్చి, విజిటింగ్ కార్డు డ్రైవరు చేతికిచ్చి పంపాడు.

ఆ ఆఫీసు యావత్తూ కళకళలాడుతోంది. రెండేళ్ళ క్రితం నరసరాజు వాళ్ళక్లాసు కూడా యిలాగే సందడిగా వుండేది. అక్కడ పనిచేసే వాళ్ళల్లో సగానికిసగం కుర్రవాళ్ళే. అయినా అంతా కుర్రాళ్ళే అనిపించేంత సందడి అక్కడ వున్నది. నరసరాజు మురిసిపోయాడు.

ఆఫీసులో ఓమూల పదిమంది ఓ సీటుచుట్టూ చేరి మెల్లిగా నవ్వేస్తూ మాటాడుతున్నారు. వాళ్ళందరిమధ్య ఓ టైపుమిషనుంది. ఆ టైపు మిషనుముందు...

నరసరాజు ఆ టైపిస్టువైపు యింకా చూస్తూనే వున్నాడు.

"ఇదేమిటి, మీ రిక్కడున్నారా? ఇక్కడా

## "ఫ్రీ వెర్స్"లో ప్లవంగ

పరాభవ ఓడిపోయింది కొన్ని రాష్ట్రాల్లోని "కాంగ్రెసు"లా
(వి) ప్లవంగజ్యోతి వెలిగింది వేరేపార్టీల గెలుపులా.
నూనె రాసుకుని, నలుగు రుద్దుకొని, తల స్నానం చేశాడు
గెల్చిన "ఎమ్మెల్యే."
కూరలోకి నూనెలేక, పంపులోంచి నీరురాక నీలాడు
"కంట్రీమన్."
టెరిలీను చొక్కా జేబులో నూరు నోట్లు పెట్టుకుని
కారులో తిరిగాడు "బంగారు మావ."
"రిబేటు" గుడ్డలో తలమాసి, కారు రేపిన దుమ్ములో
కలిసిపోయాడు "దరిద్రుడు"
గెలిపించమని, ఓటు వెయ్యమని డిపాజిట్టు పోతుందని
వేలు కుమ్మరించి వంగిపోయాడు ఓడిన "ఎమ్మెల్లయ్య"
బస్సుసాపు, రేషన్‌షాపు, పబ్లిక్‌పంపు, మిల్కుబూత్,
పోలింగ్ బూత్ "క్యూ"లలో నిలబడి నిటారుగా వెదురుకర్ర
అయ్యాడు "ఓటరు యాదయ్య"
పంచభక్ష్య పరమాన్నాలతో పొట్ట నింపాడు "పెద్దోడు"
అమెరికా నుండి గోధుమలురాక, దేశంలో సెనగపప్పులేక
"పూర్ణ"మంటే ఏమిటో బొత్తిగా మర్చిపోయాడు 'చిన్నోడు'.
ఉగాది పచ్చడిలోని తీపిబ్రతుకు గొప్పోళ్ళది
వేపపువ్వు చేదుబ్రతుకె వేసారిన సామాన్యుడిది.
పంచాఙ్గంశాస్త్రి ఆదాయం "పదారు", ఖర్చు ఆరు
అన్నాడు దొరకు
మూల్గుతున్న రైతుకు మూడు ఆదాయం. ఖర్చు (అప్పు)
అంటావా? "ఏడు" ఈ ఏడంతా అన్నాడు.
పరాభవకో వీడ్కోలు ప్రణామం,
ప్లవంగకో పాతిక వేల స్వాగత చూతపత్ర తోరణాలు,

—"రాజేంద్ర"

మీరు ఏ రుద్యోగం చేస్తున్నారాణావాకిదినప్పుదు. మీ వారున్నారుగా వారు శ్రీమంతులు కారా అయ్యో సీతగారూ. మి రుద్యోగం చే య డ ం నాకిష్టం లేదండి. మీరుద్యోగంచేసి అలిసిపోవటం నా కిష్టంలేదు. మల్లెపూవులా నిత్యం అతి సుకుమారంగా మిరు బ్రతకాలి ఈ టైపుమిషన్ మీద మీ మవిత్రమైన వేళ్ళెంత అందటారిపోయాయో గమనించారా విల్లదు సీతగారూ మీ రుద్యోగం మానేయండి. ఓహో...మీరీ ఆఫీసులోవున్నారు గనుకనే వీళ్ళింత మందిక్కడ ఉత్సాహంగా వున్నారు అర్థమైంది. నో...వీల్లేదు. మీ రలిసిపోతూ వీళ్ళింతమందికి ఉత్సాహాన్ని పంచివ్వ కూడదు. అంతే. అది రూలు!"

నరసరాజింకా ఎన్నెన్నో అనుకుంటున్న వేళ ఆఫీసు జవాను వచ్చి సలాంచేసి "దొర పిలుస్తుండు" అన్నాడు.

నరసరాజు అతన్ని వెంబడించాడు. ఆఫీసులో

# జాలి కథ

జనాభా అంతా నరసరాజుని కళ్ళప్పగించి చూస్తున్నారు. ఎవరో ఒకతను "నరసరాజు అండ్ బ్రదర్స్ లీడింగ్ కంట్రాక్టర్స్" అని మరెవ్వళ్ళతోనో చెప్పడం విన్నాడు. దానిమీదట సీత తన వైపు చూడడం జరిగింది నరసరాజు సీత కళ్ళని దూరంనుంచే పసికట్టాడు. ఆనాడు లైబ్రరీలో కూడా యిలాగే చూచింది. ఆ నాడు సీత కళ్ళల్లో నీళ్ళున్నాయి. ఈ నాడు అవిలేవు. ఆ స్థానంలో చెప్పలేనంత ఆశ్చర్యం వున్నది. కొంచెమో గొప్పో ఆనందమూ వున్నది.

కాసేపటికి సీత తలని దించేసుకున్నది. నరసరాజు హృదయం తల్లడిల్లిపోయింది. విసురుగా దొర గదిలోకి అడుగుపెట్టేడు. అతను గదిలోకి వెళ్ళగానే, గదిలోవున్న దొర గౌరవంగా లేచి నించున్నాడు. నరసరాజీ ఆఫీసుకి రావటమిదే మొదటిసారి. కానీ, అవతలా దొర గౌరవంగా లేచి నించోటంతో నరసరాజు తన చేతిని ఉత్సాహంగా ముందుకి చాచి దొర చేతిని తాకాడు.

"నరసరాజు' అన్నాడు నరసరాజు.

"దిగ్రేట్ బనో!" అన్నాడు దొర. దొర పేరు కె. కె శర్మ.

"హేవ్ యువర్ సీట్ ప్లీజ్" అని కూడా అన్నాడు శర్మ.

ఇద్దరూ కూచున్న తర్వాత దొర బెల్లు నొక్కేడు. ఒకడు ఆ గదిలో ప్రత్యక్షమయ్యేడు.

"టూ డ్రింక్స్!" అన్నాడు శర్మ.

ఆ ఒకడు గదిలోంచి పరుగెత్తుకుంటూ వెళ్ళిపోయాడు.

"మీ ఫాదరు మాకుబాగా తెలుసు. హౌ ఈజ్ హి?"

"ఫైన్గా ఉన్నాడు. కులాసాగానే వున్నారు. విన్న మీకు ఫోన్ చేసిన...'

"అఫ్‌కోర్స్...అఫ్‌కోర్స్," అంటూనే బెల్లు నొక్కాడు.

గదిలో మరొకడు ప్రత్యక్షమయ్యేడు,

"సీతమ్మని పిలు. క్విక్..."

ఆ మరొకడూ వెళ్ళిపోయేడు.

గదిలో ఫంకా తిరుగుతోంది. దొరఅనబడే శర్మ కుర్రాఫీసరు. మంచి ట్రిమ్ముగా, నీటుగా వుండటంచేత—అతని తలనూనె తాలూకు మనోహరమైన గుబాళింపు ఆ గది నావహించింది. శర్మేదో చాలా విషయాలు మనవి చేసుకుంటున్నాడు. నరసరాజు మాత్రం కేవలం సీత రాకకోసం యెదురుచూస్తుండిపోయేడు.

శర్మ, మాటలమధ్యలో బెల్లు నొక్కేడు. కానీ, అప్పటికే మొదటివాడు రెండు డ్రింకులతో గదిలో అడుగుపెట్టేడు. డ్రింకు తీసుకుంటూ శర్మ అన్నాడు.

"సీతమ్మని రమ్మనవోయ్: ఏంచేస్తుందక్కడ? బాతాఖానీకిది చోటుకాదని చెప్పు గో"

నరసరాజు తాగబోయే డ్రింకుని ఆపి


"పర్లేదు మరేం తొందరలేదు లేండి"

అన్నాడు బెరుగ్గా.

"అయ్యోసీతా నువ్వింత నిరాదరణతో ఉద్యోగం చేస్తున్నావా? మీ వారెవరో చెప్పు" దవడపళ్లు రాలగొట్టి బుద్ధి చెప్తాను. నువ్వింత అవమానాన్ని భరిస్తూ ఉద్యోగం చేయడానికి వీల్లేదంతే" అనికూడా అనుకున్నాడు

అంతలో సీత వొచ్చింది. కొంచెం దూరంగా నించుంది. నరసరాజు కళ్ళచివర్నుంచి ఆమెని చూసేడు దేవత! ఈవిడ అమృతం తాగి వుంటుందంతే. లేపోతే. ఇంత హీనంగా ఒక చోట పని చేస్తూగూడా తన సౌకుమార్యాన్ని కించిత్తు గూడా పోగొట్టుగో లేదంటే ఏమిటర్థం?

"అవునండీ. కబురంపి పది నిమిషాలైనా రాలేదు. మీ రు ఏ మి టి చేస్తున్నారక్కడ" అన్నాడు శర్మ.



"అయ్యో, అయ్యో, పది నిమిషాలు కాలేదండీ శర్మగారూ! మీ రుత్తి పుణ్యానికి అబద్ధమాడేస్తున్నారు" అనుకుని నొచ్చుకున్నాడు నరసరాజు

సీత అన్నది—

"మావారొచ్చారు"

"నో...నో...ఐడోంట్ వాంట్ యువర్ శాడ్ స్టోరీస్! గో అండ్ బ్రింగ్‌దట్ కంట్రాక్టు ఫైల్ నెంబర్ ఫోర్. క్విక్"

సీత వెళ్ళిపోయింది. శర్మ సీత గురించే మాట్లాడేడు

"ఈ లేడీస్‌తో యిదే యాతన రాజుగారూ. మనం వాళ్ళనేం అనగూడదు యూ సెన్సిటివ్ దే ఆర్! ఈవిడగారి కథ రి! (ఇక్కడ చాలా ఆశ్చర్యపోతూ అన్నాడతను తాగి తిరగడం తప్పించి మరో పన్లేదా మానవుడికి. పైగా, వాళ్ళది లవ్ మారేజట. ఈవిడేమో అతగాడ్ని పెళ్ళి చేసుకున్నందుకు శిక్షగా అతన్ని పోషించే బాధ్యత తీసుకుంది... శర్మ చాలా విషయాలు చెప్పాడు

నరసరాజు కేడుపొచ్చినంత పనయింది. లోలోన ఏడేడు ఏడుస్తూ అతను చాలా అనుకున్నాడు

శర్మగారూ! మీ రన్యాయంగా మాట్లాడుతున్నారు. ఆడవాళ్ళు సెన్సిటివ్ గానే వుంటారు శర్మగారూ! అందులో సీత... సీత చాలామంచిది శర్మగారూ. మీరా పిల్లనేం అనకండి మీకో సిస్టరుండి, ఆ సిస్టరింత టార్చరూ అనుభవిస్తుంటే మీ కెలా వుంటుంది శర్మా. ప్రేమలో తప్పిన ఆడకూతురు సీత. జీవితం లెక్కలలో వాళ్ళ నాన్నగారూ తప్పేరు. భార్యని పోషించలేని మగాడు వుండేం చచ్చేం? పైగా ప్రేమించి పెళ్ళిచేసుకున్నాట్ట! పెళ్ళి. సీతా-నువ్విక్కడింతగా అల్లాడిపోతున్నావా? వందలూ, పదులూ ఏ చేతుల్లో నలిగి పోవాలనుకున్నాను ఆఫ్‌రాల్ అక్షలమీద జరిగే కంట్రాక్టు పారాలు పూర్తి చేస్తున్నావన్న మాట. పోవాలూ. పంకాలు దాసదాసీలు-సితా! నువ్వీ నాలుగ్గోడలమధ్యా నాకు కనిపించి నన్ను బాధ పెట్టేవు. నువ్వోడిపోయేవు నీ మీద ఆశలు పెట్టుకుని నేనూ ఓడిపోయేను

అ వేళకి సీతకొన్ని కాగితాలు పట్టుకొచ్చి టేబిల్ మీద పెట్టి వెళ్ళిపోయేప్పుడు చివరిసారిగా నరసరాజు వేపు భయంభయంగా చూచింది. నరసరాజప్పుడు తలదించేసుకుని వున్నాడు

సంతకాలు పూర్తయ్యేయి పనీ పూర్తయింది. శర్మేదో చెప్తున్నా మరేమీ వినిపించుకోకుండానే నరసరాజు గదినుంచి బయటపడ్డాడు. గది బయట బైపు మిషనొక్కటే (పాతది-మాసిపోయినదీను) వుంది అక్కడ సీతలేదు

నరసరాజు నడుస్తున్నాడు. ఏజిటర్ హాల్లోంచి సీతమాటలు వినిపించేయి.

"ప్లీజ్... నన్నిలా దగాచేయకండి మీరు" అంటున్నది సీత

"నే నెప్పుడూ నిన్ను దగాచేయలేదు సితా భార్యాభర్తలమధ్య దగా ఎందుకుంటుం దసలు? చివరిసారి. పెద్దవసరం. కాదనకు," అన్నవాడు వెంకట్రావు.

ఇద్దర్నీ చూసేడు నరసరాజు, ఆవేశంగా వెంకట్రావుమీద కలియబడి దవడపళ్ళు రాలగొట్టేంత కోపమొచ్చింది.

"ఫూల్! నువ్వు కాదురా దగా చేస్తే నువ్వేరా దగాచేశావ్ అందమైన సీతని అన్యాయంచేసింది నువ్వురా రాస్కెల్! సీతని ఉద్ధరిస్తావనుకున్నాను. ఆడదాని సంపాదనతో బతికే నువ్వు క్లాస్‌వన్ రోగ్‌వి! అవుట్ వెళ్ళిపో యిక్కడున్నుంచి సీతారండి మీరు నాతో వొచ్చెయ్యండి. నరసరాజు అండ్ బ్రదర్స్‌కి మీరివాళ నుంచి పెర్సనల్ సెక్రటరీ. మీ జీతం వెయ్యి రూపాయలు. ఫ్రీ క్వార్టర్స్ నాకారు మీకిచ్చేస్తాను కమాన్. మీరొచ్చెయ్యండి సితా! మీరీ నక్కల మధ్య బతకలేరు. వొచ్చెయ్యండి."

నరసరాజు సీతతో ఎన్నడూ మాట్లాడనట్టు, ఇప్పుడూ మాట్లాడలేదు. పైగా-ఇప్పుడది నిషేధం కూడాను. నరసరాజిప్పుడు పూర్తిగా శకుంతల మనిషి. అతనికో ఆడపిల్లా వున్నది. సంఘంలో మంచి పరపతివున్నది. బ్యాంకులో లక్షల డబ్బు వున్నది. వీటన్నిటికంటె ముఖ్యం-కొన్ని కట్టుబాట్లు వున్నాయి కనక అతనెప్పుడు సీతతో మాట్లాడనే కూడదు.

అందుచేత, అతను మవునంగా-ఏమీ జరగలేదన్నట్టు, తన కేమీ పట్టనట్టు వచ్చేసి కారెక్కేడు. కారు కదిలింతర్వాతగాని అతను తన కనుకొంకుల్లో నిలిచిన నీటిని గమనించలేదు. ●


## ఇది మీకు తెలియదా? ఎవరూ చెప్పలేదా?

చదివే అలవాటువల్ల అనేక కొత్త విషయాలు తెలుస్తాయి. అనుభవం జ్ఞానం ఎక్కువయి జీవితం ప్రతిభ ప్రజ్ఞలతో అనేకవిధాల అభివృద్ధి అవుతుంది. అయితే నిత్య జీవిత తాపత్రయాలతో వందలకొలది ఖరు పెట్టి, ప్రతిదీ కొనిచదివే తీరిక ఉండదు. దానితో తెలుసుకోవలసిన అనేక మంచి విషయాలు తెలియకుండా పోతాయి మీకీ శ్రమలేకుండా యీ లోటును భర్తీ చేయడానికి ప్రతి సంవత్సరం అన్ని మంచి పత్రికలు, పుస్తకాలు, సంవత్సరమంతా అదే వృత్తిగా చదివి వాటిలో అనుభవాన్ని, ఆనందాన్ని, జ్ఞానాన్ని, ఆశ్చర్యాన్ని ఎక్కువ చసే అనేక గొప్ప విషయాలు పేరికూర్చి, "తెలుసుకో దగ్గవి" అనే పుస్తకరూపంలో సంవత్సరానికో భాగంగా తెలుగులో ప్రచురింపబడుచున్నది చివరకు మిగిలేది, మనతో వచ్చేది, మనం చదివి తెలుసుకొనే విజ్ఞానం మాత్రమే మొదటి భాగం తయారుగా వున్నది. ఇందులో మీరు వెంటనే తెలుసుకోదగ్గ అనేకరకాల అద్భుత విషయాలున్నాయి. పది సామాన్య జన్మలలోరాని అనుభవ ఆనందాలను, దీనొక్కసారి కాలక్షేపంగా, చదివినంతలో పొందగలరు. కుటుంబలో అందరికి ఉపయోగిస్తుంది. మీయింట్లో విద్యార్థులకు కూడా ఎంతో లోకజ్ఞానం తెస్తుంది. చదవడం మొదలిడితే పూర్తి అయ్యేవరకూ మానరు. చదువులో యిదివరకు మీరు చవిచూడని ఎన్నో గొప్పరుచులు చూపిస్తుంది దానెత్తు బంగారం అయినాసరే యిచ్చి కొని చదవదగ్గ విషయాలందున్నాయి. ఒక సంవత్సర శ్రమ ఫలితం. రచన పి. ఎస్. మూర్తి, యం. ఏ. 320 పేజీలు. ధర, పోస్టు ఖర్చులతో సహా రు.5 ఇది మీరు చదివాక, మీమనసాక్షిగా మీరనుకొన్నట్లు లేదనుకొంటె, మీకు పుస్తకంఅందిన మూడురోజుల్లో తిరిగివంపిన ధరలో పోస్టుఖర్చు రూ. 1 పోను, మిగతా రూ. 4 యదార్థంగా మీకు వెంటనే తిరిగి పంపబడును. ప్రతి పేజీలోను రత్నాలలాంటి అనేక అమూల్య విషయాలున్నాయి ఇవే మీరు స్వంతంగా తెలుసుకోలాలంటే అనేకవందల రెట్లు, ఖర్చు శ్రమ అగును. అటాంటి శ్రమలేకుండా యిది మీకు అమర్చి పెట్టినట్లు అందుబాటులో ఉంది. ముందుగా డబ్బు పంపే పనిలేదు, దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్రకు ఉత్తరం వ్రాస్తే పోస్టు ఖర్చులతోసహా రూ. 5 లకు వి. పి. పోస్టులో పంపబడును. ఇది మీరు త్వరపడవలసిన చక్కటి అవకాశం.